# పాలబుగ్గలు పసిడిమొగ్గలు

వేంపల్లి రెడ్డినాగరాజు



బాలసాహిత్యం

పిల్లల నీతి కథలు – మహతీకృష్ణ పబ్లికేషన్స్

# యుక్తి

అనగనగా ఓ అడవిలో ఓ నక్క దారి వెంబడి వెళుతూ ఓ చెట్టుకు అల్లుకునివున్న ఓ ద్రాక్ష తీగను చూసింది.

గుత్తులు గుత్తులుగా వ్రేలాడుతున్న ద్రాక్షపళ్ళను చూడగానే దానికి బాగా నోరూరింది.

పైగా బాగా ఆకలిమీద వుండడంతో ద్రాక్షపండ్లు అందుకునేందుకు ప్రయత్నించింది.

కొమ్మ మరీ ఎత్తులో వుండడంతో ఎన్నిసార్లు పైకెగిరినా దాని ప్రయత్నం ఏమాత్రం ఫలించలేదు.

వెంటనే నక్కకు తన తాతలకాలం నాటి సంగతి గుర్తుకు వచ్చింది.

అప్పట్లో ఇలాగే ప్రయత్నాలు ఫలించక 'అందని ద్రాక్షపండ్లు పుల్లన' అంటూ వెనుదిరిగిన తన తాత కళ్ళ ముందు మెదలాడింది.

అయితే తాను మాత్రం తన తాతలా వెనుదిరగకూడదనుకుంది. ఆ చెట్టు వద్దనే తచ్చాడసాగింది.

"ఏంటి నక్కబావా, ఎవరికోసమో ఎదురుచూస్తున్నట్లున్నావే?" అడిగింది ఆ వైపుగా ఎగురుకుంటూ వచ్చిన ఓ కాకి.

"మరేంలేదు, కాసేపు ఈ చెట్టుకు కాపలాగా వుండమని చిరుతపులి అడిగితే వున్నా" బదులిచ్చింది నక్క.

"చెట్టుకు కాపలాగా వుండడం ఎందుకు?" కుతూహలంగా ప్రశ్నించింది కాకి.

"ఈ చెట్టుపైకి ఎవరూ ఎక్కకుండా చూడాలట" సమాధానమిస్తూ అంది నక్క.

# చేపలవేట

అనగనగా ఒక రాజు. ఆయనకు ఏడు మంది కొడుకులు.

గురుకులంలో చదివేవాళ్లంతా వేసవి శెలవుల్లో ఇంటికి వచ్చారు.

కాలక్షేపం కోసం గాలాలు సిద్ధం చేసుకొని చేపల వేటకి వెళ్ళారు.

అయితే నది ఒడ్డుకు వెళ్లిన వాళ్లకి పూర్తిగా ఎండిపోయివున్న నది కనిపించింది.

చేపలు దొరకలేదనే బాధతో దిగులుగా ఇంటిముఖం పట్టారు రాకుమారులు.

నిరాశగా వెళుతున్నవాళ్లకి దారినపోయే దానయ్య ఎదురుపడ్డాడు.

వాళ్ల దిగులను గమనించి “రాకుమారులూ మీరంతా ఎందుకంత నిరాశగా వున్నారు?” అడిగాడు దానయ్య.

“చేపల కోసం వచ్చాం, ఒక్క చేపకూడా దొరకలేదు” చెప్పారు వాళ్లు.

“నదిలో నీళ్లే లేకుంటే చేపలు ఎలా దొరుకుతాయి?” చెప్పాడు దానయ్య.

“నీళ్లు ఎందుకు లేవు?” ప్రశ్నించారు రాకుమారులు.

“ఆకాశం వర్షించక పోవడం వల్ల” సమాధానం చెప్పి తనదారిన తాను వెళ్లిపోయాడు దానయ్య.

“ఆకాశమా, నువ్వు ఎందుకు వర్షించలేదు?” తలలు పైకెత్తి అడిగారు రాకుమారులు.

“వరుణదేవుడు మేఘాల్ని కరిగించలేదు కాబట్టి” బదులిచ్చింది ఆకాశం.

# గొప్పలకు పోతే...

అనగనగా ఓ వాగు గట్టున్న వున్న చెట్టుపై వుండే పావురానికీ, చెట్టుకు సమీపంలోనే నివశిస్తున్న ఓ చీమకీ స్నేహం కుదిరంది.

అయితే చీమ కాస్తంత బడాయిది. దాని మాటలు కోటలు దాటేవి. ప్రతి చిన్న విషయానికీ గొప్పలు చెప్పుకునేది.

"మిత్రమా, అలా గొప్పలు చెప్పుకోవడం మంచి పద్దతికాదు" చెప్పింది ఓ రోజు పావురం చీమ ధోరణి నచ్చక.

"నా గొప్పదనం చూసి నువ్వు కుళ్ళుకుంటున్నట్లున్నావే" అంది ఆమాటలకు చీమ. ఆ సమాధానంతో కాస్తంత నొచ్చుకుంది పావురం.

ఇలా వుండగా ఓ రోజు దప్పిక తీర్చుకునేందుకు వెళ్ళిన చీమ కాలుజారి వాగులో పడిపోయింది.

"మిత్రమా, నీటిలో పడి ప్రమాదంలో వున్నావు, చెట్టు ఆకును తెంపి వేస్తాను, దాని సాయంతో గట్టుకు చేరుకో" చెప్పింది పావురం.

"నేను ప్రమాదంలో వున్నానని ఎలా అనుకున్నావు?, సరదాకోసం ఈత కొట్టేందుకు నేనే నీటిలో దిగాను" చెప్పింది చీమ బింకంగా.

చిన్నబుచ్చుకున్న పావురం ఎటో వెళ్లిపోయింది. వెంటనే చీమ నానాతంటాలు పడి గట్టుకు చేరుకుంది.

మరోసారి పెద్ద వానా, గాలి రావడంతో చీమ దాచిపెట్టుకున్న ఆహారం పూర్తిగా పాడయ్యి తినడానికి ఏమీ లేకుండాపోయింది.

ఈ సంగతి గమనించిన పావురం "మిత్రమా నా దగ్గర తిండి గింజలున్నాయిగానీ, రా కలసి ఆరగిద్దాం" పిలిచింది ఆప్యాయంగా.

"అబ్బే, ఇప్పుడే కదా రాజుగారి ఇంటికి విందు భోజనానికి వెళ్లివస్తున్నా, అన్నీ ఘుమ ఘుమలాడే పదార్ధాలే, కడుపు నిండి పోయింది" అంది చీమ.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Pala+Buggalu+Pasidi+Moggalu**

* * *